COMMUNIST PARTY OF INDIA (MARXIST)
ANDHRA PRADESH COMMITTEE
H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం :

విజయవాడ
తేది : 28.11.2015

# హామీలను ఉల్లంఘించి మభ్య పెడుతున్న ప్రభుత్వ వైఖరికి ఖండన

ప్రభుత్వం ప్రజాసమస్యలను మభ్యపెట్టి మరుగు పరుస్తున్నది. అంగన్‌వాడీ ఉద్యోగులకు వేతనాలు పెంచుతున్నట్లు ప్రకటించి 6నెలలు అయినా నేటికీ అమలు చేయలేదు. పైగా నాలుగు మాసాలుగా జీతాలు చెల్లించలేదు. జీతాల పెంపుదల జీవో విడుదల చేయాలనే ఆందోళన అందువల్లనే.

రైతులకు రుణమాఫీ, డ్వాక్రా రుణమాఫీ, ఇసుక లాభాలు డ్వాక్రా సంఘాలకు అని మాయమాటలతో కాలం వెళ్ళబుచ్చి సమస్యలు తీవ్రతరం కావడానికి కారణమైంది. ఎన్జీవోలకు, ఆర్టీసి, మున్సిపల్ కార్మికులకు మధ్యాహ్న భోజన పథకం వారికి ఇచ్చిన హామీలు నేటికీ కొన్ని అమలుకు నోచుకోలేదు. ఈ వాస్తవాలను కప్పిపెట్టిన ప్రభుత్వం వక్రీకరిస్తున్నారని దుష్ప్రచారం చేయడం ప్రజాస్వామ్య మనుగడకే ప్రమాదం. ప్రజాసంఘాలు, సంస్థలు, రాజకీయ పక్షాలు ప్రభుత్వ ఈ వైఖరిని ఖండించాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటి విజ్ఞప్తి చేస్తున్నది.

ఇప్పటికైనా మించిపోయింది లేదు. ఉద్యోగులకు ఇచ్చిన హామీల అమలుకు తక్షణం జీవోలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం. లేనిపక్షంలో అందరూ ఐక్యం అవుతారని గుర్తించాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

ధన్యవాదములతో...

(పెనుమల్లి మధు)
రాష్ట్ర కార్యదర్శి